ప్రజాశక్తి

బుధవారం 10 జనవరి 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

ఎస్మాను ఉపసంహరించాల్సిందే..

- అంగన్‌వాడీ, మున్సిపల్, సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి
- ఒంగోలులో ప్రజాసంఘాల నేతల రాస్తారోకో
- నాయకుల అరెస్టు, పూచీకత్తుపై విడుదల



ఒంగోలులో కల్పనను అరెస్టు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెపై ఎస్మా చట్టాన్ని విధించడాన్ని వ్యతిరేకిస్తూ, మున్సిపల్ కార్మికులు, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలకు పరిష్కారం చూపాలని కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జైల్‌భరో పిలుపు మేరకు మంగళవారం ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో చేస్తున్న నేతలను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి.. వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ తరలించారు వారిని వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ▶ 2లో



అద్దంకిలో సిఐటియు నేత గంగయ్యను అరెస్టు చేస్తున్న పోలీసులు

అంగన్‌వాడీలకు నోటీసులు..!

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో, కంభం

సిఎం జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని సమ్మె చేపట్టిన అంగన్‌వాడీలకు నోటీసులు జారీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అంగన్‌వాడీల సమ్మెను నిషేధిస్తూ.. ప్రభుత్వం ఎస్మా జీవో జారీ చేసిన విషయం తెలిసిందే.. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీలు సమ్మె విరమించకుంటే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. పోస్టు ద్వారా అంగన్‌వాడీలకు నోటీసులు అందజేసే చర్యలను ముమ్మరం చేశారు. విధులకు హాజరుకాకుంటే షోకాజ్ నోటీసులు ఇస్తామని మంగళవారం కంభం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సమ్మెలో ఉన్న అంగన్‌వాడీలకు ఫోన్ చేశారు. తమకు జీతాలు పెంచే వరకు విధులకు హాజరుకాబోమంటూ అంగన్‌వాడీలు సూపర్‌వైజర్‌కు తేల్చిచెప్పారు. సంక్రాంతి పండుగ లోపు ప్రభుత్వం అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించకపోతే కేంద్రం వరకు తమ పిలుపు వినపడే విధంగా సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న కారు

ఇద్దరు దుర్మరణం

▶ 3లో

విజయవాడలోనే బాలినేని మంతనాలు

- సిఎం జగన్‌ను కలిసేందుకు వేచి ఉన్న మాజీ మంత్రి
- ఇళ్ల స్థలాల నిధుల కోసం సిఎంఒ అధికారులతో చర్చలు



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సిఎం జగన్‌తో భేటీ కోసం రెండు రోజులుగా మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి విజయవాడలో వేచి ఉన్నారు. సిఎం జగన్‌ను కలిసే అవకాశం మంగళవారం నాడు కూడా రాలేదు. ఇటీవల వరకూ హైదరాబాద్‌లో ఉన్న బాలినేని సోమవారం నాడు విజయవాడ వచ్చారు. సిఎం జగన్‌ను కలిసి ఎంపీ మాగుంట వ్యవహారంతో పాటు ఇళ్ల స్థలాలకు నిధుల విషయంపై ▶ 2లో

విఆర్ఎల సమావేశం

కనిగిరి : స్థానిక సిఐటియు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని విఆర్ఎలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాల్యాద్రి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షుడు ఓర్సు ఆంజనేయులు మాట్లాడుతూ విఆర్ఎలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తరహాలో పేస్కేలు అమలు చేయాలన్నారు. అర్హత కలిగిన వారికి విఆర్ఓగా ఉద్యోగోన్నతి కల్పించాలన్నారు. సంఘ గౌరవ అధ్యక్షుడు గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ విఆర్ఎల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు..ఈ సమావేశంలో జనవిజ్ఞాన వేదిక కనిగిరి పట్టణ కార్యదర్శి జివి.శ్రీనివాసరెడ్డి , విఆర్ఎల సంఘం నాయకులు ఖాజా రసూల్ ,రామ లింగయ్య ,నరేంద్ర పాల్గొన్నారు.

డిటిఒకు సన్మానం

గిద్దలూరు రూరల్ : విశ్రాంత ఉద్యోగులు తమ లైఫ్ సర్టిఫికెట్లను ఫిబ్రవరి నెల చివరిలోపు అందజేయాలని జిల్లా ఖజానా అధికారి జగన్నాథరావు కోరారు. స్థానిక ఉపఖజానా కార్యాలయాన్ని మంగళవారం సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా డిటిఓ మాట్లాడుతూ గిద్దలూరు ఉపఖజానా కార్యాలయం పరిధిలో 1,645 మంది విశ్రాంత ఉద్యోగులు ఉన్నట్లు తెలిపారు. అందరూ వచ్చేనెల చివరిలోపు తమ లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలన్నారు. అనంతరం జిల్లా ఉపఖజానాధికారి జగన్నాథ రావును విశ్రాంత ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, శివారెడ్డి, గర్రె శ్రీనివాసులు ,భాస్కర్ రెడ్డి, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలోనే బాలినేని మంతనాలు

(మొదటిపేజీ తరువాయి)

తాడోపేడో తేల్చుకోవాలనే వచ్చారు. రెండు రోజులుగా సిఎం జగన్ బిజీగా ఉన్నందున బాలినేని కలిసే అవకాశం రాలేదు. అయితే ఆయన సిఎంకు వెళ్లి ప్రత్యేక కార్యదర్శి ధనుంజయరెడ్డితో భేటీ అయ్యారు. ఒంగోలులో ఇళ్లస్థలాలకు నిధుల విషయం ఆయనతో చర్చించారు. రేపోమాపో డబ్బులు అందాయని చెబుతున్నారు. ఇక బాలినేని ఓ హోటల్‌లో బస చేస్తున్నారు. ఇక్కడే తనను కలిసిన జిల్లా నేతలతో మంతనాలు సాగిస్తున్నారు. టిక్కెట్ల వ్యవహారంపై వాడివేడిగా చర్చలు సాగిస్తున్నారు. మంగళవారం నాడు కనిగిరి నియోజకవర్గ నేతలు బాలినేనిని కలిశారు. అభ్యర్థి విషయంపైనే చర్చించారు. ఇక బాలినేని అసలు ఎజెండా మాత్రం ముందుకు కదలడం లేదంటున్నారు. ఇళ్ల స్థలాలకు నిధులు కేటాయింపు, మాగుంటకు ఎంపీ టిక్కెట్టు తదితర అంశాలు సిఎం జగన్‌ను కలిస్తే తప్ప వాటిపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. సిఎంను కలిసేందుకు బాలినేని విజయవాడలోనే వేచి ఉన్నారు.

'ఎస్మా'ను ఉపసంహరించాల్సిందే..

(మొదటిపేజీ తరువాయి)

తొలుత సిఐటియు జిల్లా కార్యాలయం నుండి బస్టాండ్ వద్దకు ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమ్మెపై విధించిన జీవో నెంబర్ 2 ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో చేస్తున్న నేతలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి.. స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జయంతి బాబు, కౌలు రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.బాలకోటయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి కొండారెడ్డి, శ్రామిక మహిళ జిల్లా నాయకురాలు పి.కల్పన, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల రమాదేవి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె మాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురాం, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ వినోద్, జిఎం పిఇస్ జిల్లా కార్యదర్శి టి తిరుపతయ్య, రజక వత్తి దారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మంచికలపాటి శ్రీనివాసరావు ప్రసంగించారు. రాస్తారోకో కార్యక్రమానికి సివిల్ సప్లై హమాలీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి బత్తుల గోపాలరావు, ఎల్ఐసి యూనియన్ నాయకులు పి సుబ్బారావు, సిఐటియు జిల్లా నాయకులు టి.మహేష్, బంకా సుబ్బారావు, పి ఆంజనేయులు, జి రమేష్ రాంబాబు తదితరులు నాయకత్వం వహించారు. రాస్తారోకో కార్యక్రమంలో అంగన్‌వాడీలు సమగ్ర శిక్ష, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

అద్దంకిలో నాయకుల అరెస్టు

అద్దంకి: అంగన్‌వాడీ కార్యకర్తలపై ఎస్మాను వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు, ఇతర ప్రజాసంఘాల నాయ కులు అద్దంకి తహశీల్దార్ కార్యాలయం వద్ద జైల్‌భరో కార్యక్రమంలో భాగంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు సిహెచ్.గంగయ్య, తంగిరాల వెంకటేశ్వర్లు, కెఎల్‌డి.ప్రసాద్, శింగరకొండను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

డాక్యుమెంటు పోయినవి

బాపట్ల జిల్లా, కొల్లూరు మండలం, పోతార్లంక గ్రామానికి చెందిన ఈడుపుగంటి రాధిక W/o వెంకటేశ్వరరావు అను నాకు చెందిన దాక్యు మెంట్ నెం.1626/2009, రసీదు నెం.1089, మరియు దానికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ నెం.1140/2008, రసీదు నెం.955తో భట్టిప్రోలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజులు డిసెంబర్ 29-12-23న పోతార్లంక నుండి వెల్లటూరు వచ్చి అక్కడ నుండి భట్టిప్రోలుకు జిరాక్సుల నిమిత్తం వచ్చు మార్గ మధ్యంలో జారిపోయినవి. దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు పంపగలరు.

ఇట్లు
ఈడుపుగంటి రాధిక
W/o వెంకటేశ్వరరావు
పోతార్లంక గ్రామం,
సెల్ నెం.9866154140

పబ్లిక్ నోటీస్

నా క్లయింటు ప్రకాశం జిల్లా, ఒంగోలు మండలం కరవది గ్రామ డోర్ నంబరు 8-11 నివాసి లేట్ తిప్పగుడిశె అంకారావుగారి కుమారుడు తిప్పగుడిశ శ్రీనివాసరావుగారు మాకు ఇచ్చిన సంజాయిషి మేరకు యావన్మంది ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా పూర్వంలో దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని తిప్పగుడిశ అంకారావుగారి పూర్వీకుల వలన సంపాదించబడి ఆర్.సి.సి. డాబాయింటిని నిర్మించి యున్నారని తదుపరి వారు మరణించగా వారి వారసులయిన వారి భార్య తిప్పగుడిశ సుబ్బులు మరియు వారి కుమారులయిన నా క్లయింటు, వారి సోదరుడు తిప్పగుడిశ కోటేశ్వరరావుగారికి జాయింటుగా సంక్రమిచబడినదని, తదుపరు నా క్లయింటు తల్లిగారు మరియు వారి సోదరుడు దిగువ షెడ్యూలు దాఖల ఆస్తిని ఒంగోలు సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజష్టరు కాబడిన సెటిల్‌మెంటు దస్తావేజు నెం. 9745/2022 ద్వారా నా క్లయింటుగ దఖలు పరచినారని, తదాది నా క్లయింటు సదరాస్తిని సర్వ సంపూర్ణ హక్కులతో అనుబవిస్తున్నారని, ఇప్పుడు నా క్లయింటు దిగువ షెడ్యూలు దాఖల ఆస్తిని ""**కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**" ఒంగోలువారి వద్ద తనఖా ఉంచి ఋణం తీసుకొనుచున్నారు. కావున ఎవరికైనను సదరు ఆస్థి గురించి గాని, హక్కుల గురించి గాని అభ్యన్తరాలు వున్నయెడల లిఖితపూర్వకంగా తగిన దస్తావేదులతో ఈ నోటీసు ప్రకటించిన **(ఏడు) దినములలోపు,** ఈ క్రింది సంతకం దారుని సంప్రదించగలరు. లేని యెడల ఎవ్వరికీ ఏవిధమైన అభ్యంతరాలు గాని, హక్కులు గాని లేవని భావించి మా క్లయింట్ దిగువ షెడ్యూల్ ఆస్థి పై ఋణము తీసుకొనగలరు. గడువు తరువాత వచ్చు అభ్యంతరాలును మా క్లయింట్ గాని రుణదాతను కానీ భద్ధపరచ జాలవని యావన్మందికి తెలియజేయటమైనది.

షెడ్యూలు :

ప్రకాశంజిల్లా, ఒంగోలు స.రి.యిలాకా, ఒంగోలు మండలం, కరవది గ్రామ పంచాయతీ, దశరాజుపల్లె గ్రామ మజరా, కరవది గ్రామ సర్వే నెం. 82/1 రులో 15 గదులు స్థలమున్నూ, సదరు స్థలములో డోర్ నెం. 8-9/2 రు, అసెస్‌మెంటు నెం. 1749 రుతో నిర్మించియున్న ఆర్.సి.సి. డాబా ఇల్లు శెటిల్‌మెంటు ఆస్థికి హద్దులు. **తూర్పు:** రోడ్డు, **దక్షిణం :** దేవరపల్లి శారా బంది గారి ఇల్లు, **పడమర :** దేవరపల్లి విజయమ్మ గారి ఇల్లు, **ఉత్తరం :** తిప్పగుడిసె కోటేశ్వరరావు గారి ఇల్లు.

ఈ హద్దుల మధ్య 1080 చ.అ.లు లేక 120 చ.గజములు లేక 100.8 చ.మీ.లు విస్తీర్ణము గల స్థలమున్నూ, సదరు స్థలములో 705 చ.అ.లు కట్టుబడితో నిర్మించియున్న ఆర్.సి.సి. డాబా ఇల్లు.

స్థలం : ఒంగోలు
తేది. 09-01-2024

Sd/
చల్లా వెంకటప్పారెడ్డి, అడ్వకేట్

చల్లా వెంకటప్పారెడ్డి, అడ్వకేట్
డోర్ నెం. 46-139-67/ఎ, 2వ లైను, కృష్ణానగర్, వేంకటేశ్వరస్వామి గుడి దగ్గర, సమతానగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఫోన్ : 9848044909

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

హెచ్.ఎం.ఓ.పి: 158/2022

తటవర్తి హరినారాయణ .... పిటీషనర్

వర్సెస్

తటవర్తి లలిత అలియాస్ తల్లంలలిత ..రెస్పాండెంట్

టు,

రెస్పాండెంట్ :

తటవర్తి లలిత అలియాస్ తల్లం లలిత
భర్త: హరినారాయణ, తండ్రి: తల్లం రత్నం
నివాసం: జయప్రకాష్ వీధి, గాంధీబజారు దగ్గర
కంభం టౌన్, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు హెచ్.ఎం.ఓ.పి. 158/2022లో రెస్పాండెంట్‌కు నోటీసులు ముట్టని కారణంగా రెస్పాండెంట్ కోర్టులో హాజరగుటకు గాను పైకోర్టులో తేదీ: 30-01-2024 వాయిదా వేసినారు. కావున సదరు హెచ్.ఎం.ఓ.పి. 158/2022లో రెస్పాండెంట్ తేదీ: 30-01-2024 ఉదయం 10:30 గంటలకు కోర్టులో స్వయముగా లేదా వకీలు ద్వారా హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలెనని. లేని యెడల పై కోర్టువారు నీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 30-01-2024 **ఇ. శారద**
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.పి. 33/2018

1.గోగిరెడ్డి సత్యనారాయణరెడ్డి మరియు ఇతరులు ..... పిటీషనర్స్

వర్సెస్

1. వేమా రాజేంద్రబాబు మరియు ఇతరులు ..... రెస్పాండెంట్స్

టు,

ఆర్1.

వేమా రాజేంద్రబాబు, తండ్రి: రామమూర్తి, వయసు: 51 సం।, వ్యాపారం, నివాసం: విజయలక్ష్మి వీధి, మార్కాపూరం టౌన్, మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఐ.పి. 33/2018లో మొదటి రెస్పాండెంట్‌కు నోటీసులు ముట్టని కారణంగా మొదటి రెస్పాండెంట్ కోర్టులో హాజరగుటకు గాను పై కోర్టు వారు తేదీ: 01-02-2024 వాయిదా వేసినారు. కావున సదరు ఐ.పి.లో మొదటి రెస్పాండెంట్ తేదీ: 01-02-2024 ఉదయం 10:30 గంటలకు కోర్టులో స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 01-02-2024 **ఇ.శారద**
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

G.W.O.P.No.1/2024

Between

సజ్జా వెంకటేశ్వర్లరావు ....పిటీషనర్

మరియు

నిల్ ....రెస్పాండెంట్స్

జనరల్ నోటీసు

పై నెంబరు పిటిషనులోని పిటిషనర్, మైనర్ సజ్జా మోహిత్ తల్లిదండ్రులు చనిపోయినందున అతనికి సొంత బాబాయి అయిన పిటిషనరను సదరు మైనర్ సజ్జా మోహిత్ తరుపున పిటిషన్ షెడ్యూలు స్తులకు మైనర్ సజ్జా మోహిత్ మాత్రమే వారసుడని వారసత్వ సర్టిఫికేట్ కోసం పిటిషన్ దాఖలు నిమిత్తం మైనరుకు పిటిషనర్ ను గార్డియన్ గా నియమించి, తగు ఉత్తర్వులు ఇప్పించవలసినదిగా పై కోర్టు యందు పై నెంబరు పిటిషను దాఖలు చేసితిరి. అంతట శ్రీయుత కోర్టువారి ఉత్తర్వులు మేర యావన్మంకి తెలియజేయున ఏమనగా ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు ఉన్నచో వారు తేది: 31-01-2024 ఉదయం గం.10-30 ని.లకు స్వయంగాగానీ, వకీలు ద్వారాగానీ హాజరై వారికి గల ఆక్షేపణలు తెలియజేసు కోవలసినది లేనియెడల మీ పరోక్షమున తీర్మానించ బడును.

షెడ్యూలు

1. సజ్జా నాగరాజు, తండ్రి నాగేశ్వరరావుకు చెందిన పోస్టల్ R.D అకౌంట్ నెంబర్ 4074781445 అఫ్ సబ్-పోస్ట్ ఆఫీసు, జాండ్రపేట బ్రాంచ్ అమౌంట్ రూ.2,75,000/-లు
2. సజ్జా నాగరాజు, తండ్రి నాగేశ్వరరావుకు చెందిన Exide లైఫ్ ఇన్సురెన్స్ పాలసీ నెంబర్ 0334578 ఫర్ రూ.9,99,990/-

09-01-2024
ఒంగోలు

ఇట్లు
బొడ్డు రుద్రకుమార్, బి.ఏ., బి.ఎల్.,
అడ్వకేట్ చీరాల : 92474552452
పృధివి బాల సుబ్రహ్మణ్యం, బి.ఏ., బి.ఎల్
బోడిపోగు సుహాసిని, బి.ఏ., బి.ఎల్
పిటీషనరుల తరుపు న్యాయవాదులు,
ఒంగోలు
సెల్ : 9247137222

BEFORE THE CHAIRMAN: MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL:CUM: III ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT: AT HYDERABAD

O P. No. 1323 OF 2022

Between

PATIBANDLA RAVI TEJA
...Petitioners

AND

SRIPATHI SUNIL AND ANOTHER
...Respondents

NOTICE

To

R1. Sripathi Sunil S/o Lakshamaiah
Age Major, Occ:Business, R/o D.No.37-1-339, Miriyalapalem, Trunk Road, Ongole, Prakasham Dist. AP. 523001. (Owner of the Swift Car bearing No.AP 39 LM 4796)

R3. Pitcha Hari M S/o Lakshmi Narasimham,
Age: Major, Occ: Driver, R/o H.No.2-48, Garla Mitta, SN Padu Prakasham Dist. AP – 523225.(Driver of the Swift Car bearing No.AP 39 LM 4796)
...Respondents

Sir,

Please take notice in above case above named petitioner have filed a claim application against R1, R3 and insurance company. The said matter is posted for R1and R3 appearance and counter on 19-01-2024.

Hence, make it convenient to appear in above mentioned court and above mentioned date at 10.30A.M in person or through an Advocate otherwise the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)

G. Renuka
Advocate
H.NO.3-4-491/1, I Floor, BARKATPURA, HYDERABAD-27
MOBILE NO: 9292703778.
Counsel for the Petitioner

ప్రకటన
మహారాజశ్రీ రేపల్లె సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No: 14/2021
in
O.S.No : 86/2018

బిట్వీన్

కేసన కోటేశ్వరరావు .... పిటిషనరు/డి.హెచ్.ఆర్.

ఎదిరి

కూసంపూడి శ్రీనివాసవర్మ ....రెస్పాండెంట్ / జె.డి.ఆర్.

To

శ్రీ కూసంపూడి శ్రీనివాసవర్మ,
S/o శివరామరాజు, గాయత్రి అవెన్యూ,
2వలైను, పటేల్‌నగర్, బాపట్ల 522101,
బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్,
బాపట్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధి.

పై నంబరు E.P (డిక్రీ అమలు పిటిషను)ను పిటిషనరు/ డి.హెచ్.ఆర్ మీ తాలూకు స్థిరాస్థిని జప్తు పరపించి బహిరంగ వేలం ద్వారా విక్రయించి పై నంబరు దావా డిక్రీ బాకీ వసూలు పరపించమని కోరుచూ దాఖలు చేయగా సదరు డిక్రీని మీ పై ఎందుకు అమలు చేయకూడదో సంజాయిషీ కోరుచూ C.P.C. Order 21 Rule 22 ప్రకారం శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు పలుసార్లు పోస్టు ద్వారాను, కోర్టు ద్వారాను నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక త్రిప్పిపంపుచున్నందు న, మీకు ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసులు జారీ చేయమని శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసి యున్నారు. కావున పైనంబరు E.P (డిక్రీ అమలు పిటిషను) శ్రీ కోర్టు వారి యెదుట మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 22-01-2024కు వాయిదా వేసియున్నారు.

కావున మీరు ది.22-01-2024న పగలు గం.10-30ల లగాయతు పై కోర్టులో స్వయం గా గాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీ అక్షపణలు తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు పై E.P (డిగ్రీ అమలు పిటిషను) ను మీ పరోక్షమందు విచారించి తీర్మానించగలరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం జారీ చేయబడినది)

వాయిదా: 22-01-2024 ఇట్లు
మాదాసు పవన్‌కుమార్
మోర్ల పాపేశ్వరరావు
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాదులు,
రేపల్లె, బాపట్ల జిల్లా.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

GWOP No : 24/2023

Between

బత్తినేని వెంకట మాధవిలత ...... పిటిషనర్

మరియు

Nill ......రెస్పాండెంట్

పై నెంబరు కేసులో బత్తినేని రామయ్య కుమారుడైన బత్తి నేని రాజేష్‌కు తేదీ : 04-07-2006న రిజిస్టర్ వీలునామా ద్వారా షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని చెందజేయడమైనది షెడ్యూల్ దాఖలా స్థిరాస్తి రామయ్య మరణానంతరం తేదీ:25-8-2006 తరువాత రాజేష్ స్వాధీనం చేసుకుని దరిమిలా 23-7-2007న మైనర్ వార్డు అయిన దేవేందర్ తండ్రి రాజేష్ ఇన్‌టెస్టైట్‌గా మరణించినందున షెడ్యూల్ దాఖలా ఆస్తి మైనర్ వార్డుకు మరియు అతని తల్లి అయిన బత్తినేని వెంకట మాధవిలత కు హిందూ వారసత్వ చట్టరీత్యా సంక్రమించబడి వారు ఇరువురూ స్వాధీనానుభవంలో ఉండి మైనర్‌వార్డు అయిన దేవేందర్ యొక్క ఉన్నత చదువుల నిమిత్తం ధనం అవసరమైనందున అతని తల్లి అయిన పిటిషనర్ బత్తినేని వెంకట మాధవిలత పైతెలిపిన కోర్టులో షెడ్యూల్ దాఖలా ఆస్తిలో మైనర్ వార్డుకు గల సగభాగమును విక్రయించుటకు అనుమతి కోరుచూ పిటిషన్ దాఖలు చేసియున్నారు అట్టి పిటిషన్ పై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నట్లయితే వారు తే:22-01-2024న పైతెలిపిన కోర్టులో ఉదయం 10:30కి హాజరై వారి యొక్క అభ్యంతర ములను ప్రత్యక్షంగా గాని మరియు వారి ఏజెంట్ ద్వారా గాని తెలుపుకోవచ్చును.

షెడ్యూల్

జిల్లారిజిస్టర్ ప్రకాశం సబ్‌రిజిస్టర్ సింగరాయకొండ గ్రామం పాలేటిపాడు జరుగుమల్లి మండలం పట్టా నెంబర్319, సర్వే నెంబర్ 178/1A, య 0-84 సెంట్లు హద్దులు

తూర్పు: కోనూరి పెద్ద కొండయ్య మరియు ఇతరులు
దక్షిణం: సాదు సౌభాగ్యం భూమి,
పడమర: నల్లమోతు కోటయ్య మరియు ఇతరుల భూమి,
ఉత్తరం : మోపర్తి కోటయ్య భూమి

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
అడ్వకేటు,ఒంగోలు
ప్రకాశం జిల్లా

వైసిపి మునిగిపోయే నావ : ఉగ్ర


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి-వెలిగండ్ల

వైసిపి మునిగిపోయే నావ లాంటిందని, దాన్ని ఎవరూ కాపాడలేరని టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం డాక్టర్ ఉగ్ర మాట్లాడారు. రాష్ట్రంలో వ్యవసాయ శాఖను మూసేసి రైతులను రోడ్డున పడేటట్టు చేశారన్నారు. పచ్చని రాష్ట్రంలో నేడు రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విమర్శించారు. ఇరిగేషన్ పేరుతో రాష్ట్రంలో ప్రాజెక్టులు కడతానని హామీలు ఇచ్చి ప్రాజెక్టులు కాదు కదా కనీసం కాలువల్లో పూడిక తీయని దరిద్ర స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో యువతను చీకట్లో నెట్టేసారని తెలిపారు. ఒక్క డిఎస్‌సి కూడా విడుదల చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గవద గట్ల హరికష్ణ, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, ఉపాధ్యక్షుడు మొటాటి వెంకట సుబ్బారెడ్డి, మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి కారంపూడి వెంకటేశ్వర్లు, మండల తెలుగు రైతు అధ్యక్షుడు మీనిగా కాశయ్య, కొండు విజయభాస్కర్ రెడ్డి, కేసరి రమణారెడ్డి, టిడిపి మండల అధికార ప్రతినిధి గంజి రాజశేఖర్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

దళితులను మోసం చేసింది జగనే

ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

శింగరాయకొండ : దళితులను నమ్మించి మోసం చేసింది ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. స్థానిక పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో మంగళ వారం రాత్రి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు వేల్పుల శింగయ్య, నాయకులు చీమకుర్తి కష్ణ, కూనపరెడ్డి వెంకట సుబ్బారావు, షేక్ సందాని బాషా, తెలుగు యువత అధ్యక్షుడు షేక్ సనావుల్లా, మందలపు గాంధీ చౌదరి, మించాల బ్రహ్మయ్య, సుదర్శి ప్రసాద్ రావు శీలం చంటి, షేక్ యస్ధాని, షేక్ గౌస్, రవికుమార్ పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-సిఎస్.పురం

సిఎస్.పురంలోని కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సేవాపథకం లో భాగంగా మండల పరిధిలోని కోవిలంపాడులో మంగళవారం ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా పశు వైద్యురాలు డాక్టర్ టి.అమత ఆధ్వర్యంలో పశువులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఇన్‌ఛార్జి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.జనార్ధన్, కళాశాల డీన్ నున్నా త్రిమూర్తులు, సర్పంచి షేక్ బుజ్జి, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిధిలోని మారెళ్ల గ్రామంలో కేంద్ర ప్రభుత్వం పథకాలపై అవగాహన కార్యక్రమం నిర వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. డ్రోన్ ద్వారా పొలాల్లో పైర్లకు మందులు పిచికారీ చేసే విధానంపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఒ జి.వెంకటస్వామి, ఎపిఎం జి.సత్యానందం, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ వి.వాసుదేవరాజు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ రాంబాబు, సర్పంచి పి.వెంకటరావు , గ్రామస్తులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేకుల షెడ్ కూల్చివేత

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామంలో పశువుల ఆస్పత్రి ప్రక్కనున్న దేవదాయ భూమికి సంబందించిన ఊరచెరువు కట్ట స్థలానికి సంబంధించిన రేవు వద్ద అనాది కాలం నుంచి ప్రజలు పసుపు కుంకమ పంచుకొంటున్నారు. అయితే ఆ స్థలాన్ని పులి కుమారి ఆక్రమించుకొని పశువులను కట్టివేసింది. రేవు వద్దకు బాటలేకుండా ఇబ్బందులకు గురి చేసింది. దీంతో గ్రామ మహిళలు రేవు బాట స్థల ఆక్రమణను తొలగించాలని ఇటీవల ధర్నా నిర్వహించారు. చివరకూ పోలీసుల చొరవతో ఆస్థలంలో ఎలాంటి కట్టడాలు , గేదెలను కట్టివేయరాదు అంటూ ఎండోమెంట్ అధికారుల చేత బోర్డు ఏర్పాటు చేయించారు. ఈ నేపథ్యం కుమారి తిరిగి రాత్రికి రాత్రే షెడ్డు నిర్మాణం చేపట్టింది. షెడ్డును తొలగించకుండా మెస్ ఏర్పాటు చేయింది. మహిళలంతా ఐక్యంగా మంగళవారం షెడ్డు తొలగించాలని ధర్నా నిర్వహించారు సమాచారం తెలుసుకున్న ఎస్ఐ హరిబాబు తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని దేవదాయ ధర్మదాయ శాఖ సిబ్బందితో షెడ్‌ను తొలించారు. దీంతో సమస్య సద్దుమణిగింది.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని ప్రయివేటు పాఠశాల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు మంగళవారం నిర్వహించారు. శ్రీసాయి బాలాజీ హైస్కూల్ నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కమల కాన్సెప్ట్ స్కూల్‌లో కరెస్పాండెంట్ పవన్‌కుమార్ అధ్యక్షతన ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విచిత వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వాసవీ విద్యానికతన్‌లో పాఠశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ కె.రంగయ్య అధ్యక్షతన సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ వక్కలగడ్డ రాధిక, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యురాలు గోళ్ల వరలక్ష్మి, చాటకొండ రాధ పాల్గొన్నారు.


సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులు

పేరుకుపోయిన చెత్త తొలగింపు

ప్రజాశక్తి- మార్కాపురం రూరల్

మార్కాపురంలో పేరుకుపోయిన చెత్త అనే శీర్షికతో ప్రజాశక్తి దిన పత్రికలో మంగళవారం ఓ కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. 16 మంది రెగ్యులర్ కార్మికులు, 22 మంది బదిలీ కార్మికుల చేత ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. చెత్తా చెదారాన్ని తొలగించి బ్లీచింగ్ చల్లించారు. మురుగు కాలువల్లోని పూడికను తీయించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డి. రవీంద్ర మాట్లాడుతూ కార్మికులు సమ్మె బాట పట్టడంతో మురుగు, చెత్తాచెదారాలు తొలగించేందుకు కొంతమేర ఇబ్బంది ఏర్పడిందన్నారు.

ప్రజాశక్తి కథనానికి స్పందన


చెత్తను తొలగిస్తున్న కార్మికుడు

సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షం

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

బిల్ కిస్ బానో కేసుపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. స్థానిక కోర్టు సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి. సోమయ్య, సిపిఐ నాయకులు అందె నాసరయ్య, షేక్ ఖాసిం, ఎంపిజె నాయకుడు అబ్దుల్ రజాక్, జెఐహెచ్ నాయకులు అష్రఫ్ అలీ, సికిందర్, ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకుడు సుదర్శన్, పాస్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ నారాయణ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు జవాజి రాజు, సిఐటియు నాయకుడు పందిటి రూబెన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కె.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు

ట్రాక్టర్‌ను ఢీకొన్న కారు ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

ట్రాక్టర్‌ను కారు వేగంగా ఢీకొట్టడంతో ఇద్దరు దుర్మరణం చెందిన ఘటన మండలం లోని అద్దంకి-నార్కెట్‌పల్లి జాతీయ రహదారిపై కొప్పెరపాడు గ్రామ సమీపంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. అద్దంకి వైపు కట్టెల లోడుతో వెళుతున్న ట్రాక్టర్‌ని కొప్పెరపాడు గ్రామ సమీపంలో హైవేపై అద్దంకి వైపే వెళ్లే కారు అతి వేగంగా ఓవర్‌టేక్ చేయబోయింది. ఈ క్రమంలో కారు ట్రాక్టర్‌ను బలంగా ఢీకొనడంతో కారులోని ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. కారు నెంబర్ టీఎస్ 09 ఎఫ్ డి 0206గా ఉంది. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.


ప్రమాదంలో దెబ్బతిన్న కారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

పొదిలి : కుక్కను తప్పించబోయి ఆటో బోల్తా కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన పొదిలి-ఒంగోలు ప్రధాన రహదారిపై మర్రిపూడి మండలం జి.అగ్రహారం గ్రామం వద్ద మంగళవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో బాపట్ల జిల్లా వేటపాలెంగ్రామానికి చెందిన కావూరి సుబ్బయ్య(51) అక్కడిక్కడే మృతి చెందాడు. అందిన వివరాల ప్రకారం... కనిగిరి ప్రాంతంలో గేదెలను కొనుగోలు చేసి స్వగ్రామమైన వేటపాలెం తీసుకువెళ్తున్నారు. అగ్రహారం గ్రామం వద్దకు వచ్చేసరికి అడ్డువచ్చిన కుక్కను తప్పించ బోయిన ఆప్పి ఆటో బోల్తా పడింది. దీంతో సుబ్బయ్య అక్కడిక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని మరిపూడి ఎస్ఐ శివ బసవరాజు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

క్రైమ్ కాలమ్

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

రాచర్ల : విద్యుత్ షాక్‌తో ఓ యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని పలుగుంటి పల్లె గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కాకి వెంకటేశ్వర్లు (26) అనే యువకుడికి బోరు మోటర్ వద్ద విద్యుత్ తీగ తగిలి షాక్ తో మతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువతి మృతిపై కేసు నమోదు

రేపలె : మండల పరిధిలోని పోటుమెరక గ్రామానికి చెందిన రేపల్లె ప్రియాంక మృతిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు చోడయపాలెం ఎస్ఐ అబ్దుల్ రజాక్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... పోటు మెరక గ్రామానికి చెందిన ప్రియాంకకు అదే గ్రామానికి చెందిన పూర్ణచంద్రరావుతో రెండు సంవత్సరాల క్రితం వివాహమైంది. ఈ నెల 4న క్షణికావేశంలో ప్రియాంక తన ఒంటిపై డీజిల్ పోసుకొని నిప్పు అంటించుకోవడం తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు ప్రియాంకను గుంటూరు జిజిహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మతి చెందింది.తహశీల్దారు మల్లికార్జునరావు సమక్షంలో శవ పంచినామా నిర్వహించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మతురాలకు 9 నెలల బాబు ఉన్నాడు.

భార్యను హతమార్చిన భర్త

అద్దంకి : కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యపై భర్త రోకలి బండతో దాడి చేయడంతో మృతిచెందిన ఘటన మంగళవారం వెలుగు చూసింది. ఎస్ఐ వెంకటేశ్వర్లు వివరాల ప్రకారం... మండల పరిధిలోని శంకవరపాడు గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి (28)కి కలుకూరు గ్రామానికి చెందిన రాజశేఖర్ రెడ్డితో 9 ఏళ్ల క్రితం వివాహమైంది. ఇటీవల ఇద్దరు ఘర్షణ పడుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం ఇద్దరు గాయపడ్డారు. చివరకూ రాజశేఖరరెడ్డి రొకలి బండతో భాగ్యలక్ష్మిపై దాడి చేశాడు. ఆమె తీవ్ర గాయాలు కావడంతో ఒంగోలులోని ఓ ప్రయివేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది.



ధర్నాలో మాట్లాడుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల నాయకులు

ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

ప్రజాశక్తి - బాపట్ల

సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె ఉధృతం చేస్తామన్నారు. సమస్యలు పరిష్కారం చేయకపోగా షోకాజ్ నోటీసులు, ఉద్యోగులు తొలగింపు ఉత్తర్వులతో బెదిరింపు చర్యలకు పాల్పడడం సమంజసం కాదన్నారు. బెదిరింపు చర్యలు వెనక్కి తీసుకోకపోతే సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వైఎస్ జగన్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సాయికుమార్, అశోక్, రమేష్, మోహనరావు, రాజేష్, వీరయ్య, సుధారాణి పాల్గొన్నారు.



కలెక్టరేట్‌కు మున్సిపల్ కార్మికుల నిరసన ర్యాలీ

మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - బాపట్ల

మున్సిపల్ కార్మికులు హక్కుల సాధనకు సమ్మె కొనసాగిస్తున్నారు. సిఐటియు, ఎఐటియుసి సంయుక్తంగా మున్సిపల్ కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి మజుందార్, ఎఐటియుసి నాయకులు మాల్యాద్రి పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికుల ధర్నాలో సిఐటియు నేత పి కొండయ్య

చీరాల : ఆరోగ్యాలను పణంగా పెట్టి వెట్టి చాకిరీ చేస్తున్న మునిసిపల్ కార్మికుల సమస్యలు ప్రభుత్వంకు పట్టావాని సిఐటియు సీనియర్ నాయకులు పి కొండయ్య అన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించకుండా ఎస్మా ప్రయోగించడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికైనా జీతాలు పెంచాలని, ఔట్‌సోర్సింగ్ కార్మికుల పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సింగయ్య, ఎఐటియుసి నాయకులు దాసు, బాబురావు పాల్గొన్నారు.



కోర్టు ఆవరణలో న్యాయవాదుల నిరసన ధర్నా

కోర్టు ఆవరణలో లాయర్ల నిరసన

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

ఎపి ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఎపి భూ హక్కుల చట్టంను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ న్యాయవాదులు చేసిన నినాదాలతో కోర్టు ప్రాంగణమంతా హోరెత్తింది. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలాకృష్ణ, పులిపాక రఘురాం, నల్లమోతు సుబ్బారావు, ఎన్ ప్రసాదరావు, డి భాస్కర్, వి సత్య ప్రసాద్, జడ్ భాషా, సతీష్ రాజా, డి ఫిలిప్, కిషోర్, సి ప్రేమ్‌చంద్, ఎ ప్రతాప్, ఎల్ శ్రీనివాసరావు, స్టాలిన్ విమల్ కుమార్, కొర్నేల్, బి కమల్ కుమార్, జనరల్ సెక్రటరీ ఇమ్మడిశెట్టి బాలకృష్ణ, మహిళా న్యాయవాదులు ఉషారాణి, నాగమోహిని, దివ్య, నాగలక్ష్మి పాల్గొన్నారు.

తాళ్లతో చేతులు కట్టుకొని నిరసన



బాపట్లలో చేతులు కట్టేసుకుని అంగన్‌వాడీల నిరసన



ఇంకొల్లులో అంగన్‌వాడీల రాస్తారోకో

ప్రజాశక్తి - బాపట్ల

అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగించడాన్ని నిరసిస్తూ స్థానిక అంగన్‌వాడీల సమ్మె శిబిరం వద్ద తాళ్లతో చేతులు కట్టుకొని నిరసన తెలిపారు. అంగన్‌వాడీలు చేపట్టిన 24గంటల రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరాయి. దీక్షల్లో ఎ బ్యూలా, ఎం సులోచన, పి లత, పి రమాదేవి కూర్చున్నారు. అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు శైలశ్రీ మాట్లాడుతూ ఎస్మా ప్రయోగించడం దుర్మార్గం అన్నారు. ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్, భోగిరెడ్డి తిరుమలరెడ్డి, నూతలపాటి కోటేశ్వరరావు, కె నాగేశ్వరరావు, శరత్, సామేలు మద్దతు ప్రకటించారు. సమ్మెలో సీతామహాలక్ష్మి, గీత, హేమమాలిని, శ్రీలత పాల్గొన్నారు.

అద్దంకి : అంగన్‌వాడి కార్యకర్తలపై ఎస్మా ప్రయోగించి సమ్మె అణిచివేసే ప్రయత్నం ప్రభుత్వం చేసినప్పటికీ అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె కొనసాగించారు. సిపిఎం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, కెవిఎస్ ప్రసాదు, తన్నీరు సింగరకొండ, పి తిరుపతిరెడ్డి, సిపిఐ నాయకులు వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సంతమాగులూరు : అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె, దీక్షలు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద కొనసాగించారు. యూనియన్ నాయకులు మస్తాన్ బి, శ్రీదేవి, మల్లేశ్వరి, ఎస్తేరా రాణి, నిర్మల, ఆదెమ్మ, రమణ పాల్గొన్నారు.

కొల్లూరు : అంగన్‌వాడీలు చేతులకు నల్ల రిబ్బన్లు కట్టుకుని చేతులు పైకెత్తి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు టి కృష్ణమోహన్, సిఐటియు మండల నాయకులు బి అగస్టీన్, బి సుబ్బారావు, అంగన్వాడి లీడర్లు సౌభాగ్య, లక్ష్మి, భాగ్యం, కాశి, ఆదిలక్ష్మి, నగరాజకుమారి పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : ఎన్నికలకు ముందు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలను అణచివేయడానికి ఎస్మా ప్రయోగిస్తే సమ్మె మరింత ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎనికపాటి రాంబాబు, సెక్టార్ యూనియన్ నాయకులు తాళ్లూరి రాణి, పల్లెపోగు శ్యామల, నాగ పుష్పరాణి, కుసుమ, జ్యోతి, రాజేశ్వరి, అంకమ్మ పాల్గొన్నారు. సమ్మెకు మద్దతుగా శ్రీ విఘ్నేశ్వర కూరగాయల వర్తక సంఘం అధ్యక్షులు కన్నెగంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 150మందికి కూరగాయలు పంపిణీ చేశారు.

అమృతలూరు : అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలంటూ నినదిస్తూ చేయి చేయి కలిపి ఐక్యంగా పోరాడదామని ర్యాలి చేశారు. కార్యక్రమంలో రత్న కుమారి, ఎస్ సుజాత, ఎం లలిత కుమారి, ప్రసన్న రాణి పాల్గొన్నారు.

రేపల్లె : అంగన్‌వాడీ యూనియన్ నాయకులు డీ జయప్రద, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ అంగన్‌వాడీల పట్ల కక్షధోరణి మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో కెవి లక్ష్మణరావు, అంగన్‌వాడీ నాయకులు బేబీ రాణి, రజిని, నాగమణి, సుజాత పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అంగన్‌వాడీలు స్థానిక పంచాయతీ కార్యాలయం వద్దనున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి సుధాకర్, సత్యనారాయణ, నాగరాజు పాల్గొన్నారు.

వేమూరు : అంగన్‌వాడీలు సెంటర్లో మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు నాయకులు బునిగల ఆగస్టీన్ పాల్గొన్నారు.

బాపట్ల రూరల్ : అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జెవివి రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర్లురెడ్డి కోరారు. దీక్షలో టి రమాదేవి, పి లత, ఎం సులోచన, బ్యూలా, శైలజ, వసంత, సీతామాలక్ష్మి, గీత, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందార్, బిటి రెడ్డి, శరత్ పాల్గొన్నారు.

చెరుకుపల్లి : అంగన్‌వాడీ కార్యకర్తలు ఖోఖో ఆడి నిరసన తెలిపారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ నినాదాలు చేశారు.

ఇంకొల్లు రూరల్ : అంగన్‌వాడీ కార్యకర్తలు రోడ్డుపై భైఠాయించి నిరసన తెలిపారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీక్షలకు సిపిఎం, టిడిపి, జనసేన పార్టీలతో పాటు సిఐటియు మద్దతు ప్రకటించింది. వివిధ పార్టీల నాయకులను అరెస్టు చేశారు. సిఐటియు కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు ఖండించారు.

కారంచేడు : అంగన్‌వాడీలు తహశీల్దారు కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. సిఐటియు నాయకులు పి కొండయ్య, అంగన్వాడి నాయకులు శ్రీలక్ష్మి, క్రీస్తు రాజ్యం, కళ్యాణి, హఫీజ, శివలీల, ఆదిలక్ష్మి, రాధా పాల్గొన్నారు.

చీరాల : అంగన్‌వాడీ కార్యకర్తలపై ఎస్మా చట్టం దుర్మార్గమని సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు అన్నారు. తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ నాయకురాలు పి ప్రమీల, జి సుజీవన, శిరీష, బుల్లెమ్మాయి, భూలక్ష్మి పాల్గొన్నారు.

పర్చూరు : అంగనవాడీ కార్యకర్తలు స్థానిక బొమ్మల సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, ఎం డేవిడ్, బీ చినదాసు, చింతగుంట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు బాసటగా 'సతీష్'

ప్రజాశక్తి - బాపట్ల

అంగన్‌వాడీలకు మాజీ ఎంఎల్‌సి అన్నం సతీష్ ప్రభాకర్ సహకారంతో ఒక్కొక్కరికి 25కిలోల బియ్యం బస్తాలను సమ్మె శిబిరం వద్ద మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ అంగన్‌వాడీలకు సందేశం పంపారు. అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపారు. బాపట్ల పరిధిలోని 253 అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు, ఆయాలు 506మందికి ఒక్కొక్కరికి 25కిలోల బియ్యాన్ని అందజేశారు. అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెల అంశంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. ఎస్మా చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు.

రావినూతలలో క్రికెట్ పోటీలు ప్రారంభం



క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి హనిమిరెడ్డి



సినీనటులు రఘుబాబు

ప్రజాశక్తి - మేదరమెట్ల

మండలంలోని రావినూతల ఆర్‌ఎస్ సిసి ఆధ్వర్యంలో 30వ సంక్రాంతి క్రికెట్ కప్ పోటీలు మంగళవారం వైభవంగా సినీ నటులు ఎర్ర రఘుబాబు ప్రారంభించారు. భారత బ్యాడ్మింటన్ మాజీ కార్యదర్శి కరణం చెంచు పున్నయ్య చౌదరి, శ్రీ భ్రమర టౌన్షిప్ అధినేత గల్లా రామచంద్రరావు, ఎన్ మోహన్ దాస్ హాజరయ్యారు. క్రికెట్ ప్రియులకు ఆనందాన్ని పంచటానికి ముందుకు వచ్చిన శ్రీ భ్రమర టౌన్షిప్ వారిని అభినందించారు. ఎర్ర రఘుబాబు బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. టోర్నమెంటులో 16 జట్లు వివిధ రాష్ట్రాల నుండి పాల్గొననున్నాయి. నాకౌట్ పద్ధతిలో టి20 ఫార్మేట్ లో ఆట జరుగుతుంది. మొదటి మ్యాచ్‌గా జిడిసిఎ లెవెన్ గుంటూరు, సిక్కోలు సీట్స్ చిత్ర వైజాగ్ జట్టుల మధ్య జరిగింది. సమయం సమయం తక్కువగా ఉండటంతో 17ఓవర్లకు మ్యాచ్ ని కుదించారు. చిక్కోలు చీట్స్ వైజాగ్ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదటిగా బ్యాటింగ్ చేసిన గుంటూరు జట్టు కేవలం 89పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యింది. అది 15ఓవర్లలో మాత్రమే. అనంతరం వైజాగ్ జట్టు కేవలం 9.2 ఓవర్లలో 3 వికెట్లను మాత్రమే కోల్పోయి 90పరుగులు చేసి లక్ష్యాన్ని చేదించింది. 2వ మ్యాచ్ మధ్యాహ్నం కోకా ఇఫోర్11 హైదరాబాద్, సిడి సిపి11 తిరుపతి జట్ల మధ్య జరిగింది. హైదరాబాద్ జట్టు టాస్ గెలిచి 20ఓవర్లలో ఐదు వికెట్లను కోల్పోయి 213 పరుగులు చేసింది. ఈ జట్టులో తేజ 59బంతులకు 119 పరుగులు చేశాడు. టోర్నమెంటులో మొదటి రోజునే సెంచరీ చేసిన హీరోగా నిలిచాడు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన సిడిసిపి తిరుపతి జట్టు ఏ కోణంలో కూడా హైదరాబాద్ జట్టుకు ఎదురు నిలువ లేకపోయింది. 18.4 ఓవర్లలో కేవలం 106పరుగులకు ఆల్ అవుట్ అయ్యింది. దీంతో 107పరుగుల తేడాతో హైదరాబాద్ జట్టు విజయం సాధించింది. నేటి మ్యాచ్లు ఉదయం యువన్ ప్రాపర్టీస్ హైదరాబాద్ వర్సెస్ ఎంఆర్సిసి లెవెన్ చెన్నై జట్ల మధ్య జరుగునుంది. మధ్యాహ్నం సౌత్ జోన్ సిసి చెన్నై వర్సెస్ ఆస్పరిస్ 11హైదరాబాద్ జట్ల మధ్య జరగనుంది.

ఆట ఆడితే ఆరోగ్యం లేదంటే అనారోగ్యం

పంగులూరు : ఆట ఆడితే ఆరోగ్యం, లేదంటే అనారోగ్యమని వైసిపి ఇంచార్జ్ పాణెం హనిమిరెడ్డి అన్నారు. కొండ మంజులూరులో భారతదేశ టి20 క్రికెట్ పోటీలు ప్రారంభించారు. క్రికెట్ క్లబ్ చైర్మన్ కరణం స్వామి, సెక్రటరీ వెంకన్న బాబు ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా క్రీడలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. 29ఏళ్ల నుంచి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. రాష్ట్రంలో అతిపెద్ద టోర్నమెంట్ కొండ మంజులూరు వంటి గ్రామంలో నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. క్రీడలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. క్రీడలను ఎప్పుడూ రాజకీయాలకు ముడి పెట్టవద్దని అన్నారు. చీర్ గర్ల్స్ చేసిన నృత్యాలు క్రీడాకారులను, ప్రేక్షకులను అలరించాయి. మొదటి మ్యాచ్ ఒంగోలు బుల్స్, శ్రీకాకుళం జట్ల మధ్య జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన శ్రీకాకుళం జట్టు నిర్ణీత 20ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 150పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగుకు వచ్చిన ఒంగోలు బుల్స్ శ్రీకాకుళం నిర్దేశించిన లక్ష్యాన్ని 15ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఒంగోలు జట్టుకు చెందిన జోష్ 49 బంతుల్లో 80 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర వహించాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కి ఎంపిక అయ్యాడు. కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రెటరీ స్వయంప హనుమంతరావు, క్రికెట్ క్లబ్ సభ్యుడు వెంకన్న బాబు, సర్పంచ్ సిహెచ్ ప్రభాకర్, గాదె బ్రహ్మారెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



టోర్నమెంట్ టి షర్ట్ విడుదల చేస్తున్న రఘుబాబు, పున్నయ్య

కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు వేతనాల పెంపుదల గ్రాట్యుటీ అమలు చేయాలన్నారు. తొలుత ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ నాయకులు మారెళ్ళ సుబ్బారావు, బత్తుల మునసారెడ్డి. దండు అంజిరెడ్డి. అబ్బూరి లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. సమ్మెలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

టంగుటూరు అంగన్‌వాడీల సమ్మెకు టంగుటూరు, జరుగుమల్లి మండలాలకు చెందిన యుటిఎఫ్ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా టంగుటూరు యుటిఎఫ్ మండల కమిటీ రూ 20,000, జరుగుమల్లి కమిటీ రూ. 5000 కలిపి మొత్తం రూ 25,000 సంఘీభావ నిధిని అందజేశారు. అదేవిధంగా సమ్మె చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు రూ.54 వేల నిధిని ఎంఇఒ-2 తన్నీరు బాలాజీ ద్వారా సిఆర్‌పిలు, ఎంఆర్‌పిలకు యుటిఎఫ్ నాయకులు అందించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు టంగుటూరి రాము, వేశపోగు మోజెస్, టంగుటూరు, జరుగుమల్లి మండలాల యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వరరావు, పూర్ణశ్రీ, షేక్ మస్తాన్, పుట్టా వెంకట్రావు, సీనియర్ నాయకులు నారాయణరావు, దామచర్ల శ్రీధర్, ముప్పరాజు సురేష్, పీడీ వెంకట్రావు, పూనాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు మెడకు ఉరితాళ్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ ఎస్మాను తక్షణమే రద్దు చేసి తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు రాధమ్మ, సిఐటియు జిల్లా నాయకులు రాయల మాలకొండయ్య, ముక్కు మహాలక్ష్మమ్మ, సోం వెంకట శ్రీలక్ష్మి, అనురాధ, వెంకట లక్ష్మమ్మ, రెడ్డమ్మ తిరుపతమ్మ, సువర్ణ, రూతు ,స్వప్న ,సుధారాణి ,సరస్వతి, ఆదిలక్ష్మమ్మ, పెద్దక్క, రఫియా తదితరులు పాల్గొన్నారు.

కొండపి : జీవో నెంబర్ 2ను వెంటనే రద్దు చేయాలని అంగన్‌వాడీ డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.వందనం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కెజి.మస్తాన్ పాల్గొన్నారు.


ఒంగోలు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

గిద్దలూరు రూరల్ : అంగన్‌వాడీలపై ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తహశీల్దారు సీతారామయ్యకు వినతి పత్రం అందజేశారు. తొలుత సిఐటియు కార్యాలయం వద్ద నుంచి తహశీల్దారు కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పద్మ, నరసింహులు, సిఐటియు రాచర్ల మండల నాయకుడు థామస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగయ్య మురళి, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు స్వర్ణ, ఫాతిమా ,రూతమ్మ , స్వచ్ఛభారత్ కార్మిక సంఘం నాయకుడు ఆనందరావు, మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం నాయకులు లక్ష్మీదేవి, కుమారి , నరసమ్మ మురా వర్కర్స్ యూనియన్ నాయకుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.


మద్దిపాడులో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

కనిగిరి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసి. కేశవరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సుజాత, సీత, రజిని, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, సౌందర్య, రామ సుబ్బులు, డివైఎఫ్ఐ నాయకులు నరేంద్ర, ఐద్వా నాయకులు బషీరా, శాంత కుమారి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

దర్శి : అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకుడు తాండవ రంగారావు డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు యాసిన్, హనుమంతరావు, సుజాత, రవణమ్మ, తిరుపతమ్మ, దయామణి, సువర్ణ, సువర్ణలత, పాల్గొన్నారు.

మద్దిపాడు : అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బంకా సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆదిలక్ష్మి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా వారిని బెదిరింపులకు గురిచేయడం దుర్మార్గమని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జె.జయంతిబాబు తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెకు రైతు, కౌలు రైతు సంఘాలు వివిధ ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌలురైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. శ్రీకాంత్, అంగన్ వాడీ యూనియన్ నాయకులు వెంకటసుబ్బమ్మ, దుర్గాభవాని, రమ,ఉప్పుటూరి అరుణ,రజనీ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నల్ల రిబ్బన్లతో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం.రఫీ, ఏరియా కో ఆర్డినేటర్ షేక్ అమీర్‌బాషా, అంగన్‌వాడీ నాయకులు మల్లేశ్వరి, పి.సుభాషిణి, నాగ మల్లేశ్వరి, అరుణ కుమారి, సుజాత, రోజా, సుబ్బులు, సునీత, అరుణ, జయమ్మ, నాగరాజ కుమారి, సుబ్బులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు జీవో 2 కాపీలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు షేక్ ముంతాజ్, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, భారతి, ధనలక్ష్మి, మేరికుమారి, కాశీశ్వరి పాల్గొన్నారు.


వెలిగండ్ల లో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు


యర్రగొండపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు



కనిగిరిలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు


విజయసాయిరెడ్డితో డాక్టర్ మురళీ కృష్ణ

విజయసాయి రెడ్డిని కలిసిన డాక్టర్ పెరుగు మురళీకృష్ణ

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరికి చెందిన వైసిపి వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళీకృష్ణ యాదవ్ వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డిని తాడేపల్లిలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం కనిగిరి నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు.

12 నుంచి క్రికెట్ టోర్నమెంట్

సిఎస్.పురం : సంక్రాంతి పండుగ సందర్భంగా సిఎస్.పురం గ్రామంలో కెవిఎస్.రాయల్, ఎస్‌వి.ప్రసాద్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఈనెల 12 నుంచి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల స్థాయిలో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.50,116, ద్వితీయ బహుమతిగా రూ.30,116, తృతీయ బహుమతిగా రూ.20,116, నాల్గవ బహుమతి రూ.10,116 అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఈనెల 11లోపు ఎంట్రీ ఫీజు రూ.1000 తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

13 నుంచి వాలీబాల్ పోటీలు

నాగులుప్పలపాడు :సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామంలో మాదాసు కష్ణమూర్తి మెమోరియల్ ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి మండల స్థాయిలో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు మాదాసు రాంబాబు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఎంట్రీ ఫీజు రూ. 500 చెల్లించి ఈనెల 11 లోపు లోపల తమపేర్లు నమోదు చేసుకోవాలన్నారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.10116, ద్వితీయ బహుమతిగా రూ.7116, తృతీయ బహుమతిగా రూ. 5, 116, నాల్గవ బహుమతి రూ.3,116 అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు పి. రమణ 846392 7363, జి.ఎలీషా 9948066757 సెల్ నంబర్లను సంప్రదించాలన్నారు.

పండ్లు పంపిణీ

ఒంగోలు కలెక్టరేట్ : ఒంగోలు నగరం లాయర్ పేటలోని బీసీ ప్రభుత్వ బాలుర కళాశాల హాస్టల్ లో విద్యార్థులకు దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ చక్కగా చదువుకునే పేద విద్యార్థు లకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు దన్నారపు మస్తాన్ రావు, మాజీ కౌన్సిలర్ తన్నీరు సురేష్, నత్తల శ్రీనివాసరావు, హాస్టల్ వార్డెన్ రత్తయ్య శ్రీనివాసరావు, ర భరత్ పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

వెలిగండ్ల : ఆడుదాం - ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కుడలిలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ టి.సుకుమార్, ఎంఇఒ-2 రామిరెడ్డి, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

11న ప్రతిభా పరీక్ష

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మూడు నుంచి ఏడవ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులకు నర్సరావుపేట కేరిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపిక నిమిత్తం ఈ నెల 11న పరీక్ష నిర్వహిస్తున్నట్లు అకడమిక్ డైరెక్టర్ శివ నారాయణ, శ్రీ గౌతమీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్.వి. సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక శ్రీ గౌతమి జూనియర్ కళాశాలలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాథ్స్, ఇంగ్లీష్, లాజికల్ రీజనింగ్‌లో ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష ఉంటుందన్నారు. ప్రతి తరగతిలో మెరిట్ సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఈ నెల 17న పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని కేరిడ్జ్ క్యాంపస్ లో భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం 9642510330, 8333804560 సెల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

'జగనన్న సురక్ష'తో కార్పొరేట్ వైద్యం

ప్రజాశక్తి-కురిచేడు

పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే జగనన్న సురక్ష పథకం యొక్క ఉద్దేశమని జడ్‌పిటిసి నుసుం వెంకట నాగిరెడ్డి తెలిపారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో కురిచేడు సర్పంచి కేశనపల్లి కృష్ణయ్య అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కురిచేడు పంచాయతీ పరిధిలోని గొల్లపాలెం, కాటంవారిపల్లె, పేరంబొట్లపాలెం, కురిచేడు గ్రామాల ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కురిచేడు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎంపిటిసి బుల్లం వెంకట నరసయ్య, కురిచేడు మాజీ సర్పంచి ఆవుల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిఎస్ పురంరూరల్ : మండల పరిధిలోని చెన్నపనాయునిపల్లి సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని వైసిపి మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, ఎంపిడిఒ రామచంద్రరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా 309 మందికి వైద్య చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పెద్ద సుబ్బయ్య, హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు షేక్ గౌస్, వైసిపి యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, షేక్ రజాక్, వైద్యులు, వైద్యసిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు గురవయ్య, షేక్ నాయబ్ రసూల్, ఎఎన్ఎం, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.


మందులు అందజేస్తున్న నాయకులు, వైద్యులు


కేక్ కట్ చేస్తున్న ఎంఎల్ఎ కోన రఘుపతి

ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

ఎన్నికలకు ముందు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష హెూదాలో చేసిన ప్రజాసంకల్పయాత్ర నేటికి ఐదేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా స్థానిక వైసిపి కార్యాలయంలో 5వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే కోన రఘుపతి కేక్ కట్ చేశారు. రాష్ట్రంలో విప్లవత్మకమైన రాజకీయ మార్పులు తెచ్చిన ప్రజాసంకల్పయాత్ర తెలుగు వారి మదిలో ఇప్పటికీ గుర్తుండే ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పనిచేసి వైసిపిని గెలిపించాలని కోరారు.


ధర్నా చేస్తున్న ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు, కార్మికులు

కొత్త వాహన చట్టాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఆర్టీసీ డిపో వద్ద ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం డ్రైవర్లపై తెచ్చిన బిఎన్ఎస్ 106చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈచట్టంతో భవిష్యత్తులో డ్రైవర్ల ఉద్యోగాలకు మనుగడ ఉండదని అన్నారు. బిఎన్ఎస్ చట్టంతో పదేళ్ల జైలు శిక్షతోపాటు రూ.లక్షలు జరిమానా, లైసెన్స్ రద్దు చేస్తారని అన్నారు. రానున్న రోజుల్లో డ్రైవర్ల ఉద్యోగాల్లో చేరేందుకు ఎవరు ముందుకు రారన్నారు. రోడ్లు సక్రమంగా ఉంటే యాక్సిడెంట్లు ఎందుకు జరుగుతాయని ప్రశ్నించారు. ఎం వసంతరావు, కోటరెడ్డి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, భాష, జయరాజ్ పాల్గొన్నారు.


ఆనందబాబు సమక్షంలో టిడిపిలో చేరిన కుటుంబాలు

వైసీపీ నుంచి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అమర్తలూరు గ్రామానికి చెందిన 30కుటుంబాలు వైసిపి నుండి మాజీ మంత్రి నక్కా ఆనందబాబు సమక్షంలో టిడిపి కండువాలు కప్పుకున్నారు. వైసిపిలో సఖ్యత లేకపోవడం, వైసిపి విధివిధానాలు నచ్చకపోవటంతో టిడిపిలో చేరినట్లు ప్రకటించారు.

విద్యార్థులకు చవన్ ప్రాష్ పంపిణీ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్ : విద్యార్థులకు వ్యాధినిరోధక శక్తిని పెంచే ఆయుర్వేద చవన్ ప్రాష్ మెరుగైన ఫలితాలను ఇస్తుందని ఆయుర్వేద వైద్యశాల ఇంచార్జి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి అంజమ్మ తెలిపారు. స్థానిక శారదా నికేతన్ కళాశాల్లోని 200మంది విద్యార్థులకు చవన్ ప్రాష్ లేహ్యం పంపిణి చేశారు. కొణిదెన ఆయుర్వేద వైద్యశాల కాంపౌండర్ బొల్లాప్రగడ తనూజా, ఖాజాబీ పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం ఉంటే చర్యలు

ప్రజాశక్తి - బాపట్ల రూరల్ : అక్రమంగా సారా, మద్యం కలిగి ఉంటే చర్యలు తప్పవని సెబ్ సీఐ సుంకర శ్రీనివాసులు హెచ్చరించారు. మండలంలోని కొండుబోట్ల వారి పాలెంలో మద్యం బాటిళ్లు ఉన్న వ్యక్తిని అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. స్టువర్ట్ పురంలో బెల్లం ఊట ను ధ్వంసం చేశామని తెలిపారు. 10 మద్యం సీసాలు, 400లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేశామన్నారు.

ఉపాధ్యాయురాలు ఫాతిమాకు నివాళి

ప్రజాశక్తి - బాపట్ల రూరల్


ఫాతిమ చిత్రపటానికి ఉపాధ్యాయుల నివాళి

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయినిగా సావిత్రిబాయి పూలే ప్రసిద్ధి నొందితే తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయినిగా షేక్ ఫాతిమా ప్రఖ్యాతి పొందారని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అన్నారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో జమేదారు పేటలో షేక్ ఫాతిమా 193వ జయంతి సభ మంగళ వారం నిర్వహించారు. సాహితీ భారతి కోశాధికారి మద్రి మాల్యాద్రిరావు, సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే మహిళా విద్య కోసం పాఠశాలను ఏర్పాటు చేయాలనుకుంటే ఎవరూ ఇల్లు ఇవ్వని పరిస్థితుల్లో షేక్ ఉస్మాన్ అనే అతను తన ఇంటిని పాఠశాలకు ఇవ్వటమే కాక తన సోదరి షేక్ ఫాతిమాను సావిత్రిబాయి పూలేకు సహకారిగా ఏర్పాటు చేశారన్నారు. సావిత్రిబాయితో పాటు ఫాతిమా కూడా ఉపాధ్యాయ శిక్షణ పొంది తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలిగా చిరస్థాయిగా నిలిచారన్నారు. ఎన్ కృష్ణ, పువ్వాడ వెంకటేశ్వర్లు, ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామ చంద్ర మూర్తి పాల్గొన్నారు.

ఎస్‌టీయు కార్యాలయంలో ఫాతిమ షేక్ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా 2002లో రిటైరైన షేక్ మెహరున్నిసా టీచర్‌ను సన్మానించారు. ఎస్టీ యు జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్, , రావూరి నరసింహ వర్మ, తెలుగు సాహితీ భారతి అధ్యక్షులుషేక్ ఆదం షఫీ, షేక్ పీరు పాల్గొన్నారు.

ఫైలేరియా నిర్మూలనకు రక్త పరీక్షలు

ప్రజాశక్తి - బాపట్ల


వైద్య పరీక్షలు చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఫైలేరియా వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలకు నమూనాల సేకరణ వేగవంతం చేసినట్లు వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి ఎస్ విజయమ్మ తెలిపారు. ఫైలేరియా నిర్మూలనకు చేపడుతున్న కార్యాచరణపై అధికారులతో మంగళవారం సమీక్షించారు. జిల్లాలో పీహెచ్ సి, యూపీహెచ్‌సీల ఆరోగ్య సిబ్బంది గ్రామీణ ప్రాంతాల్లో ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 12వరకు జిల్లాలో ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. ప్రజల సహకరించాలని కోరారు. గ్రామాల్లో 3వందల మందికి రక్త నమూనాలు సేకరిస్తారని అన్నారు. రైలుపేటలో రాత్రి 8గంటల నుండి పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. సమావేశంలో మలేరియా జిల్లా అధికారి వై రాజకుమార్, వైద్యాధికారి డాక్టర్ కిరణ్, ల్యాబ్ టెక్నీషియన్ కిరణ్, హెల్త్ సూపర్ వైజర్ జూగుంట రాంబాబు పాల్గొన్నారు.

క్రీడాకారునికి జనసేన ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బాపట్ల రూరల్



మండలంలోని వెదుళ్ళపల్లికి చెందిన త్రోబాల్ క్రీడాకారుడు కోట రాజేష్ ఫిబ్రవరి 2న దుబాయ్‌లో జరిగే అంతర్జాతీయ త్రోబాల్ పోటీలకు భారత దేశం తరుపున ఎంపికయ్యాడు. ఆ క్రీడాకారుడిని ప్రోత్సహిస్తూ జనసేన తరుపున రూ.25,116ఆర్థిక సాయాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి గుంటుపల్లి తులసీ కుమారి అందించారు. కర్లపాలెం మండల ఉపా ధ్యక్షులు చిలకల సురేంద్రబాబు, విష్ణు మొలకల చంద్రమోహన్, కారుమూరి అంజ నేష్, కత్తి నాగలక్ష్మి, కామిశెట్టి సాయిబాబు, కొండ పాటురి వీరాంజనేయులు పాల్గొన్నారు.

గంగవరంలో 14న మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మండలంలోని గంగవరంలోని ఆరోగ్య సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో ఈనెల 14న రెగ్యులర్ మెడికల్ క్యాంపు జరుగుతుందని క్యాంపు కన్వీనర్ కరి బాలచంద్రం తెలిపారు. మంచాల వెంకటరామయ్య, రంగమ్మ విద్యా వైజ్ఞానిక కళ్యాణ మండపంలో జరుగుతుందని అన్నారు. షుగర్, బిపి వ్యాధి గ్రస్తులకు పరీక్షలు చేసి కేవలం రు.200లకు మందులు అందజేస్తామని అన్నారు. మాగిశెట్టి చంద్రమ్మ, తంగా రామాంజమ్మ, వెంకటనరసయ్య, మద్దాల కృష్ణమూర్తి స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు మద్దాలి రంగారావు, రంగమణి, సరళ సహకారంతో జరుగుతుందన్నారు. వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో డాక్టర్ మంచాల రమేష్‌కుమార్, అన్నంరాజు సాంబయ్య, కరి హారిక, కొత్త రాజేంద్ర, బోడావుల శ్వేతశ్రీలు వైద్య సేవలందిస్తారన్నారు.


సమావేశంలో డిఆర్‌ఒ పివి రమణ

మెరుగైన సేవలు అందించాలి

ప్రజాశక్తి - బాపట్ల

పురపాలక సంఘం సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలందించి విమర్శలకు తావు లేకుండా పనితీరు మెరుగు పర్చుకోవాలని డిఆర్‌ఒ పివి రమణ అన్నారు. స్థానిక కౌన్సిల్ హాల్లో కార్యదర్శుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ ప్రణాళిక, రెవెన్యూ, ఇంజనీరింగ్, పారిశుద్యం విభాగాలపై ప్రత్యేక సమీక్ష చేశారు. కార్యక్రమంలో కమిషనర్ భాను ప్రతాప్, డిఇ శ్రీనివాసులు, ఆర్వో సుబ్బారావు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సుధాకర్

ఆంగ్లభాష సామర్థ్యంపై పోటీలు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

సంక్రాంతి పండుగను సందర్భంగా నివేదిత పాఠశాల ఆవరణలో ఆంగ్లభాష సామర్థ్యంపై పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపల్ పి సుధాకర్ అధ్యక్షత వహించారు. ఆంగ్లభాష ప్రాధాన్యతను గురించి విద్యార్థులకు వివరించారు. పోటీల్లో గెలిచిన విద్యార్థులకు ప్రశంశాపత్రంతో పాటు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జి సుబ్బారావు, అకడమిక్ డైరెక్టర్ వై సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు.


సదస్సులో స్కిల్ డెవలప్‌మెంట్ మేనేజర్ జె గోపినాద్

నైపుణ్యంతోనే ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి - అద్దంకి

యువతకు ఉద్యోగ ఉపాధి నైపుణ్యాభివృద్ధి అవకాశాలు, సవాళ్లు అనే అంశంపై జిల్లా స్థాయి సదస్సు వైఎస్సార్ క్రాంతి కార్యాలయం నందు మంగళవారం నిర్వహించారు. డిబిఆర్‌సి ఏరియా కో-ఆర్డినేటర్ పులిపాటి వీరయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ జె గోపీనాథ్ మాట్లాడారు. ఉపాధితో కూడిన నైపుణ్యాన్ని యువత సాధించాలని సూచించారు. డిబిఆర్‌సి రీజినల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, ఎపిడి చవళం కోటేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారిని ఎస్ దీప్తి, డిబిఆర్‌సి చీరాల ఏరియా సిటీ కో-ఆర్డినేటర్ ఎన్ భగవాన్ దాస్, లెక్చర్ కె బుజ్జిబాబు, పులిపాటి ఏబేలు, ఆర్ నరసింహారావు, మంద జోసఫ్, కొమ్మాలపాటి శివకుమార్, అల్లడి ఆంజనేయులు, గాలి సుబ్బారావు పాల్గొన్నారు.


కరపత్రం ఆవిష్కరిస్తున్న కళాపరిషత్ ప్రతినిధులు

ఎన్‌టిఆర్ కళా పరిషత్ నాటికలు

ప్రజాశక్తి -యద్దనపూడి

అనంతవరంలో ఈనెల 11నుండి 15వరకు ఎన్టీఆర్ కళాపరిషత్ నాటిక పోటీలు నిర్వహిస్తు న్నట్లు కళాపరిషత్ అధ్యక్షుడు గుదే పాండురంగారావు తెలిపారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిరోజు మూడు నాటికలు ప్రదర్శిస్తారని తెలిపారు. పోటీలను 11రాత్రి ఎన్టీఆర్ కళా పరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు ప్రారంభిస్తారన్నారు. చివరి రోజు 15న రాత్రి సినీ దర్శకులు అనిల్ రావిపూడి, గోపీచంద్ మలినేని, సినీ నటుడు అజయ్ ఘోషలు విచ్చేస్తారన్నారు. సమావేశంలో గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ, మద్దినేని జయరామకృష్ణ, పోపూరి సుబ్బారావు, పెదవల్లి వెంకటేశ్వర్లు, పోపూరి హనుమంతరావు, నిమ్మల సాంబశివరావు, పెడవల్లి కళ్యాణ చక్రవర్తి పాల్గొన్నారు.

పర్చూరు : జాతీయస్థాయి ఆహ్వాన నాటక పోటీలు ఈనెల 13నుంచి మండలంలోని వీరన్నపాలెంలో జరుగుతాయని కళానికేతన్ కళాపరిషత్ ప్రతినిధులు చిట్టినేని సాయిబాబా తెలిపారు. పోటీలకు 13నాటికలు ఎంపికైనట్లు తెలిపారు. ఎన్టీఆర్ గార్డెన్ సెంటర్లో పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. 16న బహుమతులు అందజేస్తామని తెలిపారు.

పింఛన్ పెంపు ఘనత జగన్‌దే..

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

పెన్షన్లు పెంచిన ఘనత జగనన్న ప్రభుత్వానిదేనని ఎంపిపి బండారు అనూష రాజ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక పంచాయతి కార్యాలయం ఆవరణలో పెన్షన్ల పంపిణీలో ఆమె మాట్లాడారు. మండలానికి 131 పెన్షన్లు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఆర్‌వి రాజ్యలక్ష్మి, సర్పంచ్ ఏజర్ల ప్రసన్న సైమన్, ఉప సర్పంచ్ సయ్యద్ లతీఫ్, వైసీపీ మండల అధ్యక్షులు బండారు ప్రభాకర్‌రావు, వైస్ ఎంపిపి తూమాటి చలమయ్య, ఎంపిటిసి రావి పేరయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వివాహిత మృతిపై కేసు నమోదు

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని పోటుమెరక గ్రామానికి చెందిన రేపల్లె ప్రియాంక మృతిపై కేసు నమోదు చేసినట్లు చోడయపాలెం ఎస్ఐ అబ్దుల్ రజాక్ తెలిపారు. గ్రామానికి చెందిన రేపల్లె రామాంజనేయులు కుమార్తె ప్రియాంకకు అదే గ్రామానికి చెందిన పూర్ణచంద్రరావుకు రెండేళ్ల క్రితం వివాహం అయిందన్నారు. ఈ నెల 4న క్షణికావేశంలో ప్రియాంక ఒంటిపై డీజిల్ పోసుకొని నిప్పు అంటించుకోవడంతో గుంటూరు జిజిహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిందన్నారు. తాసిల్దార్ మల్లికార్జునరావు సమక్షంలో శవ పంచినామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతురాలికి 9నెలల బాబు ఉన్నాడని తెలిపారు.

'ఆడుదాం ఆంధ్ర' పోటీలు ప్రారంభించాలి: జేసీ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు బుధవారం అన్ని మండలాలలో ప్రారంభించాలని సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశించారు. జిల్లా, మండల స్థాయి అధికారులతో మంగళవారం ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి మండలంలో నాలుగు క్రీడా మైదానాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో క్రీడలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మాదిరిగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మండల స్థాయిలో ప్రారంభమయ్యే క్రీడలకు ప్రత్యేక షెడ్యూల్ రూపొందించుకోవాలన్నారు. విజేతలకు కిట్లు ఇవ్వాలన్నారు. తాగునీరు సమస్య లేకుండా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. జగనన్న కాలనీలోని గృహ నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కాలనీల్లో పునాది దశలో ఉన్న వాళ్లకు డ్వాక్రా ద్వారా రుణ సహాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కాలనీల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. జగనన్న పాల వెల్లువ కార్యక్రమం జయప్రదం అయ్యేలా స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణ సదుపాయం కల్పించాలన్నారు. పాల ఉత్పత్తి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతులను ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వం నుండి అందించే సంక్షేమ పథకాలను వివరించాలని చెప్పారు. సామాజిక సమత సంకల్పం కార్యక్రమాలు ప్రతి సచివాలయం పరిధిలో జయప్రదంగా నిర్వహించాలని తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ సచివాలయాల స్థాయిలో ఆయన చిత్రపటాలను ఏర్పాటు చేసి ఆవిష్కరించాలన్నారు. ఈనెల 19వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో భారీ స్థాయిలో వేడుకలు నిర్వహిస్తున్నందున ఈ నెల 18వరకు సచివాలయాల స్థాయిలో విస్తృతమైన ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామీణ స్థాయిలో అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. ఈనెల 18వ తేదీన జిల్లాస్థాయి కార్యక్రమం బాపట్లలో జరుగుతోందన్నారు. కార్యక్రమాల నిర్వహణకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సాధికారత అధికారిని జె రాజాదిబోరా, డ్వామా పీడీ బి అర్జున్‌రావు, డిఆర్‌డిఏ పీడీ సిహెచ్ కృష్ణ పాల్గొన్నారు.



పంగనామాలతో నిరసన తెలుపుతున్న కార్మికులు

పంగనామాలతో నిరసన

ప్రజాశక్తి-చీమకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు పంగనామాలు పెడుతుందని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట పంగనామాలు పెట్టుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఇట్టా నాగయ్య, నాయకులు పి ఏడుకొండలు, యోహాన్, పి పద్మ, నరసయ్య, కోటేశ్వరి, చెన్నమ్మ, సరిత, గోవిందు, రమణ, రామాంజి, వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, పిచ్చయ్య, కళ్యాణి పాల్గొన్నారు.

రగ్గులు పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

దివ్యాంగులను ప్రతి ఒక్కరూ ఆదరించాలని బేతేల్ విశ్వాస ప్రార్ధన మందిరం పాస్టర్ చాట్ల ప్రేమ్ సాగర్ కోరారు. మంగళవారం యర్రగొండపాలెం పట్టణం లోని బేతేల్ విశ్వాస ప్రార్ధన మందిరం ఆవరణలో పాస్టర్ ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో పది మంది దివ్యాంగులకు ఉన్ని రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ చాట్ల ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ దివ్యాంగులను అవమానించడం, వారిని కించపరచడం చేయకూడదని తెలిపారు. నిస్సహాయులను, బలహీనులను ప్రతి ఒక్కరూ చేయూతనిచ్చి ఆదుకోవాలనే సదుద్దేశ్యంతోనే ప్రతి సంవత్సరం దివ్యాంగులకు చేతనైన సహాయం చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా దివ్యాంగులకు తమ సంఘం ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రేమ్ సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ సాగర్ కుటుంబ సభ్యులు పాస్టరమ్మ దీవెన, ప్రైవేట్ టీచర్ చాట్ల రమేష్ బాబు, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య, నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి పెద్ద పాలంకయ్య, మండల అధ్యక్షులు కొత్తపల్లి కిషోర్ లతో పాటు దివ్యాంగులు పాల్గొన్నారు.

గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఐటిడిఏ పీవో డాక్టర్ బి రవీంద్రారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 15వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా చెంచు గిరిజనులతో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ముఖాముఖి నిర్వహించనున్నట్లు తెలిపారు. మినీ గురుకుల పాఠశాల ప్రాంగణాన్ని ప్రత్యక్ష ప్రసారము చేయుటకు అనువైన స్థలంగా గుర్తించి పరిశీలించారు. అనంతరం గురుకుల బాలుర కళాశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ మేనేజర్ కెజి నాయక్, ఐటిడిఏ స్పెషల్ ఆఫీసర్ కె నాగేశ్వరరావు, కళాశాల, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



శిక్షణలో డిపిఒ నారాయణరెడ్డి, జెడ్‌పి సిఇఒ

జిల్లాలో పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని డిపిఒ జివి నారాయణ రెడ్డి సూచించారు. స్థానిక స్పందన సమావేశ మందిరంలో 2024-25 సంవత్సరంలో గ్రామ పంచా యతీ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయడానికి రెండు రోజుల శిక్షణ మంగళవారం ప్రారంభమైంది. డిపిఒ జివి నారాయణరెడ్డి, జడ్పీ సిఇఒ బి జాలి రెడ్డి మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న నవరత్నాలు, ఉపాధి హామీ పథకం, నాడు- నేడు, జలజీవన్ మిషన్, విద్య వైద్య రంగాలకు సంబంధించిన పథకాల ద్వారా 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించే దిశగా గ్రామ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గ్రామాల ఆర్థికాభివృద్ధికి తగిన ప్రణాళిక వేసుకొని గ్రామ పంచాయతీల ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. మండల, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారీలో ఉపాధి హామీ, ఫారెస్ట్, పంచాయతీరాజ్, నీటి సరఫరా వంటి శాఖలు కూడా తమ కార్యాచరణ ప్రణాళికలను మండల, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల్లో సమ్మిళితం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మర్దన్ ఆలీ, పంచాయతీరాజ్ ఎస్ఇ కొండయ్య, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆర్.లోకనాథం, డిఆర్‌డిఏ ఏపిఎం, డివిజనల్ అధికారులు, ఎంపిడిఒలు, విస్తరణ అధికారులు, మండల రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

డబుల్ ఓట్లపై అధికారులు దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కొండపి

నియోజకవర్గంలో ఉన్న డబుల్ ఓట్లపై అధికారులు దృష్టి సారించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నారదముని అధికారులకు సూచించారు. అధికారులు, నాయకులతో ప్రత్యేక సమావేశం మంగళవారం నిర్వహించారు. వైసిపి రాష్ట్ర కమిటీ నుంచి నియోజకవర్గంలో ఉన్న గ్రామాలలో కొంత మందికి హైదరాబాదులో, వారి సొంత గ్రామాలలో రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని వాటని గమనించాలని లెటరు రావడం జరిగిందన్నారు. అధికారులు వెంటనే ఆయా గ్రామాలలోకి వెళ్లి వాటిని పరిశీలించి ఎక్కడైన రెండు చోట్ల ఓటు ఉండే వాటని ఈఆర్వో దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. వెంటనే తెలంగాణ ప్రభుత్వ ఈఆర్వోకి లెటరు పంపించడం జరుగుతుందని అన్నారు. ఆధార్ సీడింగ్‌లో శింగరాయకొండ, పొన్నలూరు, టంగుటూరు పూర్తిస్థాయిలో వెనుకబడి ఉందని వాటిని వెంటనే సరిచేసుకోవాలని సూచించారు.

పొగాకు మండెలు నేలకు తగలకుండా వేసుకోవాలి

ప్రజాశక్తి-కొండపి

పొగాకు మండెలు ఎత్తయిన ప్రదేశాలలో నేలకు తగలకుండా చెక్కలు పేర్చి వాటిపై మండెలు వేసుకోవాలని వేలం నిర్వాహణాధికారి జి సునీల్‌కుమార్ సూచించారు. అనకర్లపూడి, నెన్నూరుపాడు, గుర్రపడియ, రామాయపాలెం, చవటపాలెం, పెట్లూరు గ్రామాల్లో పొగాకు పంటలను క్షేత్రమిత్ర బృందం పరిశీలించింది. చీడపీడలు, పొగాకు పంటలో వచ్చు తెగుళ్ళ వాటి నివారణ, పురుగుమందు అవశేషాల నియంత్రణ, క్రిమి సంహారక మందులు వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. మండెలు అనువైన పదునులో లేనప్పుడు మండె వస్తే ఆకు వృధా అవుతుందని తగినంత తేమ లేకపోతే ఆకులో జరగవలసిన రసాయనిక మార్పులు జరుగక నాణ్యత లోపిస్తుంది అన్నారు. మండె నుండి తేమ పోకుండా లేక బయటనున్న తేమను ఆకు పీల్చకుండా ఉండటానికి విధిగా టార్పాలిన్ బట్టలు కప్పి ఉంచవలెనని అన్నారు. పొగాకు గ్రేడింగ్ చేయు పరిసరాలలో గడ్డిపరకలు ఈకలు ప్లాస్టిక్ పేపర్లు పాన్‌పరాగ్ ప్యాకెట్లు కల్పితపదేసిన బీడి ముక్కలు వగైరా లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోనవలెనని అన్నారు. కార్యక్రమంలో కంపెనీ మేనేజర్లు జి వెంకటరావు, డివి రావు, రామాంజనేయులు, ఎం శ్రీనివాసరావు, యు శ్రీనివాసరావు, పొగాకు బోర్డు అధికారులు జి సిద్ధరాజు, టి సాయికుమార్, మోతిలాల్, కొండలు పాల్గొన్నారు.

11న మెరిట్ స్కాలర్‌షిప్‌నకు ఎంపిక పరీక్ష

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మూడవ తరగతి నుంచి ఏడు వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు కే-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ నరసరావుపేట వారి ఆధ్వర్యంలో ఏడు సంవత్సరాల మెరిట్ స్కాలర్ షిప్ ఎంపిక నిమిత్తం ఈనెల 11వ తేదీన స్థానిక శ్రీ గౌతమీ జూనియర్ మరియు డిగ్రీ కాలేజీలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు అకడమిక్ డైరెక్టర్ శివ నారాయణ తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటలకు ప్రారంభించి 90 నిమిషాల పాటు మాథ్స్, ఇంగ్లీష్, లాజికల్ రీజనింగ్ లో ఇంగ్లీష్ మీడియంలో ఉంటుందన్నారు. ఈ టెస్టులో ప్రతి తరగతిలో మెరిట్ సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఈ నెల 17న కే-రెడ్డి క్యాంపస్‌లో భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ద్వారా బహుమతులను అందిస్తారు. యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనవచ్చు. యర్రగొండపాలెంలో పరీక్ష నిర్వహిస్తామన్నారు. పరీక్షకు ఎటువంటి రుసుము లేదు. పూర్తి వివరాలకు 9642510330, 7032285134 నెంబర్లను సంప్రదించాలని శ్రీ గౌతమీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుంటక, త్రిపురారెడ్డి తెలిపారు.

12 నుండి పొదిలిలో క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-పొదిలి

రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 16వరకు మార్కాపురం నియోజకవర్గ స్థాయిలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు బీరం రాజమోహన్‌రెడ్డి తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో విలేకరులతో మంగళవారం మాట్లాడారు. ఎటువంటి ప్రవేశ రుసుము లేకుండా పాల్గొనే క్రీడాకారుల విజేతలకు మొదటి బహుమతి రూ.14,999లు, రెండవ బహుమతి రూ.9,999, మూడవ బహుమతి రూ. 4,9990లు ప్రకటించారు. ఈ నెల 14న పాతూరు ప్రభుత్వ బాలికల పాఠశాల ఆవరణలో రక్త దాన కార్యక్రమం, 15న సంక్రాంతి ముగ్గుల పోటీలు, ప్రభుత్వ జూనియర్ కాలేజ ఆవరణలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు, క్రికెట్ రిజిస్ట్రేషన్ కొరకు 8465959046కు సంప్రదించాలని కోరారు.



వైద్యశిబిరం పరిశీలిస్తున్న డాక్టర్ ఎస్ రాజ్యలక్ష్మి

పేదలకు నాణ్యమైన వైద్యం

ప్రజాశక్తి మద్దిపాడు

ప్రతి పేదవానికి నాణ్యమైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల లక్ష్యమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ రాజ్యలక్ష్మి అన్నారు. మండలంలోని సీతారామపురం సచివాలయం పరిధిలో కొష్టాలు సెంటర్లో గల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. వైద్య శిబిరానికి హాజరైన ప్రజల ఆరోగ్య సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. రోగులకు వారి చేతుల మీదగా మందుల కిట్లు అందజేశారు. రోగులకు వైద్య సేవలు అందుతున్న తీరును పరిశీలించారు. ఈ శిబిరంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ ఆశాజ్యోతి, సీతారామపురం పంచాయతీ సెక్రెటరీ పి.శ్రీనివాసులు, స్పెషలిస్ట్ డాక్టర్స్ డాక్టర్ బి రామాంజనేయులు. సాధారణ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్ సుజని, ప్రసూతి, స్త్రీల వ్యాధుల నిపుణులు డాక్టర్ పి సుస్మిత వసంత్, డాక్టర్ ఆనందమోహన్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ జగదీష్ బాబు, డాక్టర్ వినీల చౌదరి పాల్గొన్నారు.

ప్రజాసంకల్ప యాత్ర విజయోత్సవం

ప్రజాశక్తి-పొదిలి

సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర 5 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కెపి నాగార్జునరెడ్డి ఆదేశాల మేరకు పొదిలి నగర పంచాయతీ వైసిపి అధ్యక్షురాలు షేక్‌లి నూర్జహాన్ బేగం ఆధ్వర్యంలో పొదిలి విశ్వనాధపురం కొత్తూరు సెంటర్‌లో డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, గొలాటి చెన్నారెడ్డి, గూడూరి వినోద్ కుమార్, యక్కలి శేషగిరి రావు, కల్లం సుబ్బారెడ్డి, జి శ్రీను, మల్లాపురం చిన నరసింహులు, ముల్లా జాకీర్, వర్షం ఫిరోజ్ పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానికంగా గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, జడ్పి కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సర్పంచ్‌లు రామావత్ అరుణాబాయి, ఏకుల మునసారెడ్డి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, వైసిపి మండల కన్వీనర్లు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, బివి సుబ్బారెడ్డి, నాయకులు నర్రెడ్డి వెంకటరెడ్డి, ఐవి సుబ్బారావు, గురిజేపల్లి వలి, జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.



అరెస్టయిన ఉపాధ్యాయులు

అర్ధరాత్రి వేళలో ఉపాధ్యాయులు అరెస్టు

విజయవాడ ధర్నాకు వెళ్లకుండా అడ్డుకున్న వైనం

ప్రజాశక్తి-చీరాల

అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని, ఉపాధ్యాయ అరెస్టుల ప్రజాస్వామ్యకమని జనవిజ్ఞానవేదిక రాష్ట్ర నాయకులు కుర్రా రామారావు, సిఐటియు పట్టణ కార్యదర్శి వసంతరావు అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం విజయవాడలో జరగనున్న ధర్నాకు వెళ్లనీయకుండా చీరాల ప్రాంత ఉపాధ్యాయ సంఘం నేతలను పోలీసులు అర్ధరాత్రి అరెస్టు చేశారు. ఉపాధ్యాయుల అరెస్టులను జన విజ్ఞాన వేదిక నాయకులు,సిఐటియు నాయకులు తీవ్రంగా ఖండించారు. ఉపాధ్యాయ నేతలు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ జానీబాషా, ఎయిడెడ్ కన్వీనర్ కుర్రా శ్రీనివాసరావు, జి సూరిబాబు, భవాని ప్రసాద్, ఎన్.నాగరాజును ఒకటో పోలీస్‌స్టేషన్ కు తరలించగా.. భిక్షాలుబాబు, బుర్ల వెంకటేశ్వర్లు, పి. రంగారావును రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మంగళవారం ఉదయం వారిని విడుదల చేశారు.

యుటిఎఫ్ నేతలకు నోటీసులు



నోటీసు అందజేస్తున్న పోలీస్

మార్కాపురం: యుటిఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే ధర్నాకు వెళ్లవద్దంటూ యుటిఎఫ్ నాయకులకు, ఉపాధ్యాయులకు పోలీసులు సోమవారం అర్ధరాత్రి నోటీసులు ఇచ్చారు. నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఓవి వీరారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ బి.శ్రీరాములు, జిల్లా కార్యదర్శులు పి.ప్రభాకర్, వి.వెంకటరెడ్డి తెలిపారు. ప్రభుత్వం తమకు న్యాయంగా రావాల్సిన బకాయిలను చెల్లించని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



సమ్మె నోటీసు అందజేస్తున్న కాలం సుబ్బారావు

డిఆర్‌ఒకు సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం 108, 104 ఉద్యోగుల సమస్యలను ఈనెల 22 లోపు పరిష్కరించకుంటే 23 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళతామని కాంట్రాక్ట్ యూనియన్ నాయకులు హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆయా యూనియన్ల నేతలు జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.శ్రీలత, 108,104 మేనేజర్ జిలానీ, డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మికి సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా 108, 105 కాంట్రాక్ట్ యూనియన్ గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. కార్యక్రమంలో 108, 104 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఏ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కె.రవివర్మ, 108 జిల్లా కోశాధికారి కె.ఆదాం, నాయకులు బి భాస్కర్, 104 నాయకులు రామాంజనేయులు, పవన్, స్వాతి, శ్వేత, శేషయ్య పాల్గొన్నారు.



ఎడ్లపందేలను వీక్షించేందుకు వచ్చిన జనం

'గరికపాటి' ఆధ్వర్యంలో ఉత్సాహంగా ఎడ్లపందేలు



బండ లాగుతున్న ఎడ్లు

ప్రజాశక్తి-దర్శి

జనసేన దర్శి నియోజకవర్గ నాయకులు గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఎడ్ల పందేలు మంగళవారం కూడా ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. 8న జరిగిన పోటీల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను గరికపాటి వెంకట్ ఎద్దుల జత గెలుచుకుంది. ఏడో తేదీ కూడా గరికపాటి వెంకట్ ఎద్దులు గెలవడం విశేషం. మొత్తం ఎనిమిది విభాగాల్లో బహుమతులు అందించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బొటుకు రమేష్, రాయపాటి అరుణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



గెలుపొందిన బుల్లెట్‌పై వెంకట్

పంగనామాలతో మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, లేని పక్షంలో సమాన పనికి సమాన వేతనం ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్కటీ చేయకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తమకు పంగనామాలు పెట్టారని మున్సిపల్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కారం కోరుతూ ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారానికి 15వ రోజుకు చేరుకుంది. 15వ రోజు సమ్మెలో భాగంగా కార్మికులు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద పంగనామాలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. సమ్మెకు పట్టణాభివృద్ధి కమిటి నాయకులు మారెళ్ల సుబ్బారావు, ముసలారెడ్డి, అంజిరెడ్డి మద్దతు తెలిపారు. సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి బాలకోటయ్య సమ్మెకు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, యు రత్నకుమారి, కె మోహన్‌రావు, ఎం శ్రీలక్ష్మి, కె బాలకృష్ణ, ఆర్ శ్రీనివాసరావు, కె వెంకటేశ్వర్లు, ఎం లక్ష్మీకాంతం, జి నరసింహం, బి దివ్య, బి రామారావు, సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్, నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు పాల్గొన్నారు.



పంగనామాలతో మోకాళ్లపై నిల్చొని నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

కనిగిరి: మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసి.కేశవరావు, ఎఐటియుసి నాయకుడు బాలిరెడ్డి డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు వంటావార్పు నిర్వహించి నిరసన తెలియజేశారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు అంగన్‌వాడీలు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఖాదర్ వలి, చార్లెస్, మార్క్, గరటయ్య, దస్తగిరి, రమణమ్మ, ఈశ్వరమ్మ, దానియేలు, ఎఐటియుసి నాయకులు నాసర్ వలి, రత్తయ్య పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

నేడు ఎడ్ల పందేలు ప్రారంభం

ప్రజాశక్తి-దర్శి

జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన దర్శిలో బుధవారం ప్రారంభమవుతుందని దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎడ్లబలప్రదర్శన జరిగే ఏర్పాట్లు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఈ పోటీలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమానికి మంత్రులు మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గంలోని వైసీపీ అభిమానులు, కార్యకర్తలు, పశుపోషకులు పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు. రెండు రోజుల పాటు జరిగే ఈ బలప్రదర్శనకు అన్ని ఏర్పాట్లూ చేశారు.



నోటీసులు దహనం చేస్తున్న నాయకులు

షోకాజ్ నోటీసులు దహనం

21వ రోజుకి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సమగ్ర శిక్ష ప్రాజెక్ట్‌లో అన్ని విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జెఎసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద చేపట్టిన సమ్మె 21వ రోజుకి చేరుకుంది. మంగళవారం జరిగిన సమ్మెకు జెఎసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.హరిబాబు, యు.కళ్యాణి నేతృత్వం వహించారు. జిల్లాలో సమ్మెలో పాల్గొన్న సమగ్ర శిక్ష ఉద్యోగులు 415 మందికి షోకాజ్ నోటీసులు ఇచ్చారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ షోకాజ్ నోటీసులు తీసుకొని సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ వాటిని దహనం చేశారు. ఇంతలో అప్పుడే అక్కడకు వచ్చిన డిఈఒ విఎస్ సుబ్బారావును చుట్టుముట్టారు. షోకాజ్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, శ్రామిక మహిళా కన్వీనర్ పి.కల్పన పాల్గొని మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష జెఎసి నాయకులు వంశీ, ఉదయ్, బాషా, దుర్గారావు సుశీల, ఎస్తేరు రాణి కొండలరాయుడు సింగయ్య, వెంకటేశ్వర్లు, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు

11 నుంచి సెలవులు: ఆర్‌ఐఒ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్ బోర్డు ఈ నెల 11 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులను ప్రకటించిందని, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్‌ఐఒ ఏ.సైమన్ విక్టర్ తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంక్రాంతి సెలవులను ఈ నెల 11 నుంచి 17 వరకు ఇంటర్మీడియట్ బోర్డ్ వార్షిక క్యాలెండర్‌లో పొందుపరిచిందన్నారు. ప్రతి జూనియర్ కళాశాల తప్పనిసరిగా సంక్రాంతి సెలవులను ఆయా తేదీలలోనే ప్రకటించవలసి ఉందన్నారు.